ఆంధ్రప్రదేశ్ తెలుగు దినపత్రిక
www.epaper.nijamnews.in

# నిజం చెపుతాం

సంచిక : 01 సంపుటి : 53 ఎడిటర్ : క్రాంతి కుమార్ 08 - 11 - 2024 శుక్రవారం 4 పేజీలు వెల : 4/-



## అభయ' కేసు బెంగాల్ వెలుపలకు బదిలీ చేయం : సుప్రీం

**న్యూఢిల్లీ ( నిజం న్యూస్ )** ఆర్‌జి కర్ ఆసుపత్రిలో మెడికో (అభయ) అత్యాచారానికి, హత్యకు గురైన కేసును పశ్చిమ బెంగాల్ వెలుపలకు బదిలీ చేయడానికి సుప్రీంకోర్టు గురువారం నిరాకరించింది. 'కేసు విచారణ ప్రారంభించండి. పశ్చిమ బెంగాల్ వెలుపలకు మేం బదిలీ చేయం. అది మన సొంత న్యాయవ్యవస్థపైనే అనుమానాలకు తావిస్తుంది' అని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి డివై చంద్రచూడ్ స్పష్టం చేశారు. కేసును బెంగాల్ వెలుపలకు బదిలీ చేయాలని కోరుతూ దాఖలైన పిటీషన్‌ను ఈ నెల 11 నురచి ప్రారంభం కానున్న ఈ కేసు విచారణను పక్కదారి పట్టించడానికి లేదా విచారణను జాప్యం చేయడానికి ఒక ఎత్తుగడగా భావించవచ్చునని సుప్రీంకోర్టు పేర్కొంది. 'విచారణను ఆగిపోనివ్వం. విచారణ ఆగిపోవాలని కోరుకుంటున్నవారు కూడా ఉన్నారని మాకు తెలుసు' అని ప్రధాన న్యాయమూర్తి తెలిపారు. గతంలో మణిపూర్ వంటి కేసుల్లో విచారణను ఇతర రాష్ట్రాలకు బదిలీ చేసిన ఉదాహరణలు ఉన్నాయని, ఇప్పుడది అవసరం లేదని చెప్పారు. ఈ కేసులో నిజాలను వెలికితీసేందుకు అన్ని సాక్ష్యాలు ఉన్నాయని, సెషన్స్ జడ్జి అభియోగాలను మార్చే అధికారం ఉన్న సీనియర్ జ్యుడీషియల్ అధికారి అని సిజెఐ స్పష్టం చేశారు. 'దర్యాప్తు కొనసాగుతుందని సిబిఐ స్పష్టం చేసింది. మరిన్ని ఆధారాలు ఉంటే, సిబిఐ అనుబంధ ఛార్జిషీట్‌ను దాఖలు చేస్తుంది. సుప్రీంకోర్టు ఈ విషయాల్లో జోక్యం చేసుకోవాల్సిన అవసరం లేదు, సెషన్స్ జడ్జి ఈ అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుంటారు' అని సిజెఐ తెలిపారు. ఈ కేసులో ఆర్థిక అవకతవకలు జరిగాయన్న ఆరోపణలపైనా సిబిఐ విస్తృతంగా దర్యాప్తు జరుపుతోందని ఆ సంస్థ నివేదిక తెలియజేసిందని సిజెఐ పేర్కొన్నారు. ఆర్‌జి కర్ మెడికల్ కాలేజ్, ఆసుపత్రిలో జూనియర్ మహిళా డాక్టర్‌పై హత్యాచారం కేసును ఈ నెల 11 నుంచి రోజువారీ ప్రాతిపదికన కొల్‌కతా సెషన్స్ కోర్టు విచారించనుంది. ఈ నెల 4న ప్రధాన నిందితుడు సంజరు రారుపై అభియోగాలు నమోదు చేసే ప్రక్రియ పూర్తయింది.

## ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధానం : అమిత్ షా

**న్యూఢిల్లీ ( నిజం న్యూస్ )** ఉగ్రవాదంపై పోరుకు త్వరలో విధానం రూపొందిస్తామని కేంద్ర హెూంమంత్రి అమిత్ షా పేర్కొన్నారు. జాతీయ దర్యాప్తు సంస్థ (ఎన్‌ఐఎ) ఆధ్వర్యాన గురువారం జరిగిన 'యాంటీ టెర్రర్ కాన్ఫరెన్స్–2024'లో ఆయన మాట్లాడారు. కేంద్ర హెూం వ్యవహారాల మంత్రిత్వశాఖ త్వరలో జాతీయ ఉగ్రవాద నిరోధక విధానం, వ్యూహాన్ని రూపొందించనుందని తెలిపారు. యుఎపిఎ కేసులలో దాదాపు 95 శాతం నేరారోపణ రేటును సాధించడంలో ఎన్‌ఐఎ విజయం సాధించిందని అన్నారు. మోడీ ప్రభుత్వ చర్యలతో గత దశాబ్దంలో తీవ్రవాద ఘటనలు 70 శాతం తగ్గాయని తెలిపారు. టెర్రర్ – ఫైనాన్సింగ్‌ను ఆపడానికి 25 పాయింట్ల సమగ్ర ప్రణాళిక రూపొందించామని, జిహాదీ ఉగ్రవాదం నుండి ఈశాన్య ప్రాంతంలో తిరుగుబాటు, నక్సల్స్, నకిలీ కరెన్సీ, మాదకద్రవ్యాల వరకు అనేక చర్యలు తీసుకున్నామని తెలిపారు. అవసరమైనప్పుడు సంకోచం లేకుండా యుఎపిఎ ఉపయోగించాలని, దర్యాప్తులో ఎన్‌ఐఎ సహాయం తీసుకోవాలని సూచించారు.

## తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ సబ్ స్టేషన్ ప్రారంభించిన సీఎం చంద్రబాబు



**గుంటూరు ( నిజం న్యూస్ ):** ఏపీ సీఎం చంద్రబాబు నేడు గుంటూరు జిల్లా తుళ్లూరు మండలం తాళ్లాయపాలెంలో గ్యాస్ ఇన్సులేటెడ్ విద్యుత్ సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఇది 400/220 కేవీ సబ్ స్టేషన్. దీన్ని రూ.505 కోట్ల వ్యయంతో నిర్మించారు. నేడు తాళ్లాయపాలెం విచ్చేసిన సీఎం చంద్రబాబు... ఈ సరికొత్త సబ్ స్టేషన్ ను ప్రారంభించారు. ఇక్కడ్నించే మరో ఐదు సబ్ స్టేషన్లను కూడా చంద్రబాబు వర్చువల్ గా ప్రారంభించారు. ఈ ఐదు సబ్ స్టేషన్లను రూ.702 కోట్లతో నిర్మించారు. ఇక, రూ.4,665 కోట్లతో చేపట్టనున్న 14 ట్రాన్స్ కో పనులకు కూడా చంద్రబాబు నేడు వర్చువల్ గా శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో కేంద్ర సహాయమంత్రి పెమ్మసాని చంద్రశేఖర్, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి నారాయణ, పౌరసరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు కూడా పాల్గొన్నారు.

## సర్పంచ్‌లకు సముచిత స్థానం : పవన్



**అమరావతి ( నిజం న్యూస్ ):** రాజకీయ అంశాలను పక్కనపెట్టి సర్పంచులకు ప్రొటోకాల్ అమలు చేస్తూ సముచిత స్థానం ఇవ్వనున్నట్లు ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ పేర్కొన్నారు. పంచాయతీలను స్వయం సమృద్ధిగా మార్చాలనే లక్ష్యంతో ప్రణాళికలు రూపొందిస్తున్నామ న్నారు. గత ప్రభుత్వంలో పంచాయతీలకు రావాల్సిన వేల కోట్లు నిధులు దారి మళ్లించారని, వాటిని ఏం చేశారో కూడా తెలియదన్నారు. ఈ నిధుల విషయంలో ఆర్థికశాఖ అధికారులతో చర్చించి తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో గురువారం పంచాయతీరాజ్ ఛాంబర్ నాయకులతో సమావేశమై పలు అంశాలపై ఆయన చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. 15వ ఆర్థిక సంఘం నిధులు రూ.750 కోట్లు త్వరలోనే పంచాయతీల ఖాతాలకు జమ చేస్తామన్నారు. స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు వేతనాలు పెంచే అంశం ప్రభుత్వ పరిశీలనలో ఉందన్నారు. సర్పంచుల సహకారం ఉంటేనే పల్లెల్లో అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. గ్రామ వలంటీర్లకు మేలు చేయాలనే ఆలోచనతో ప్రభుత్వం ఉందని, వీరి నియామకం కోసం ఇచ్చిన ఉత్తర్వుల్లోని అంశాలు, సాంకేతిక సమస్యల వల్ల వీరి జీతాలు పెంచేందుకు అవరోధం ఏర్పడుతోందన్నారు. వలంటీర్లు ఉద్యోగంలో ఉన్నట్లు రికార్డులు ఉంటే ఏదో ఒక నిర్ణయం తీసుకోవచ్చని, అసలు వ్యవస్థలోనే వాళ్లు లేరని, దీంతో అనేక రకాల సాంకేతిక సమస్యలు ఎదురవుతున్నట్లు చెప్పారు. ప్రతి ఇంటికీ 24 గంటలు తాగునీటిని సరఫరా చేయాలనే లక్ష్యంతో జల్‌జీవన్ మిషన్‌ను కేంద్రం అమలు చేస్తోందని, పైపులైన్ డిజైన్లు, సాంకేతికత వినియోగంలో లోపాల కారణంగా అనేక సమస్యలు ఏర్పడుతున్నట్లు చెప్పారు. గ్రామీణ ప్రాంతాల్లోని తాగునీటి వనరులను రక్షించే అంశంపై సర్పంచులు దృష్టి సారించాలన్నారు. సీనరేజ్ విషయంలో స్థానిక సంస్థలకు రావాల్సిన వాటా ఇచ్చేందుకు తగిన కృషి చేస్తామని చెప్పారు. ఉపాధి పథకంలో సోషల్ ఆడిట్‌పై ప్రత్యేక దృష్టి పెట్టామన్నారు. పల్లె పండగలో భాగంగా చేపట్టిన పనులను జనవరి నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు. పంచాయతీల్లో సమస్యలపై ప్రతినెలా ఒక పర్యాయం సమావేశమవుదామని చెప్పారు.

## జిల్లా ప్రధాన న్యాయమూర్తితో కలెక్టర్ మర్యాదపూర్వక భేటీ



**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 7..( నిజం న్యూస్ ):** గురువారం జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత తో కలెక్టరు పి ప్రశాంతి స్థానిక జిల్లా కోర్టు కార్యాలయంలో సమావేశమాయ్యారు.తొలుత జిల్లా కోర్టు ఆవరణలో ప్రధాన న్యాయమూర్తి ఛాంబర్ లో కలెక్టరు పి. ప్రశాంతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛం అందచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ పి. ప్రశాంతి జిల్లా ప్రధాన న్యాయ మూర్తి తో జిల్లాలో చేపడుతున్న వివిధ అంశాలను వివరించారు . జిల్లాలో నిర్మాణ దశలో కోర్టు భవనాలు, తదితర అంశాలను ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత కి కలెక్టర్ ప్రశాంతి వివరించారు.



## మృతి చెందిన విద్యార్థి కుటుంబానికి రూ.1 లక్ష ఆర్థిక సాయం

**పార్వతీపురం, నవంబర్ 07 ( నిజం చెపుతాం ప్రతినిధి ):** జియమ్మవలస మండలం రావాడ రామభద్రపురం గిరిజన సంక్షేమ ఆశ్రమ ఉన్నత పాఠశాలలో ఏడవ తరగతి చదువుతున్న నిమ్మక సంజీవరావు ఆకస్మికంగా మృతి చెందిన సంగతి విదితమే. ఆ కుటుంబానికి తక్షణ ఆర్థిక సాయంగా ఒక లక్ష రూపాయల చెక్కును పార్వతీపురం ఐటిడిఏ ప్రాజెక్ట్ అధికారి అశుతోష్ శ్రీవాస్తవ విద్యార్థి తండ్రి నిమ్మక కృష్ణారావుకి గురువారం ఆయన ఛాంబరులో అందజేశారు.

## నాణ్యతతో గృహాలు నిర్మించుకోండి

### పెండింగ్లో ఉన్న బిల్లులు త్వరలోనే మంజూరు చేస్తాం : హౌసింగ్ ఎఈ సూరిబాబు





**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ పత్రిక ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా( నవంబర్ 7 ):** జీకే వీధి మండలం వంచుల పంచాయితీ కీ చెందిన మురుగడపల్లి గ్రామానికి హౌసింగ్ ఏఈ సూరిబాబు హౌసింగ్ వర్క్ ఇన్స్పెక్టర్ పాడల్ మరియు కూటమి సభ్యులతో కలిసి మురుగడపల్లి గ్రామానికి సందర్శించడం జరిగినది. ఈ సందర్భంగా హౌసింగ్ ఏఈ మాట్లాడుతూ ఈ గ్రామానికి పీఎం జన్మన్ పథకం ద్వారా కేంద్రం రాష్ట్ర ప్రభుత్వం ఈ గ్రామానికి 27,గృహాలు మంజూరు చేయడమైనది. మంజూరైనటువంటి గృహాలు ఇదివరకే బేస్మెంట్ లెవెల్ కి బిల్లులు 15, ఇండ్లకు పెట్టడం జరిగినది ఇంకా బిల్లులు పెట్టవలసిన 12,ఇండ్లకు రేపటి నుంచి బిల్లులు పెడుతున్నాం, అలాగే మీకు వచ్చిన మంచి అవకాశాన్ని మీరు సద్వినియోగం చేసుకొని నాణ్యతగా సొంత గృహాలు కట్టుకోవాలి ఎటువంటి పరిస్థితులను కూడా బిల్లులు ఆగకుండా మేము బిల్లులు పెడతామని హౌసింగ్ ఏఈ అన్నారు ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులులి గ్రామస్తులతో కాసేపు ముచ్చటించడం జరిగినది ఈ సందర్భంగా కూటమి సభ్యులు మాట్లాడుతూ మన రాష్ట్ర కేంద్ర గవర్నమెంట్ మన గ్రామాలకు పేద మధ్యతరగతి కుటుంబాలకు గుర్తించి ప్రతి ఒక్క పేద కుటుంబానికి సొంతగృహం ఉండాలని ఒక సంకల్పంతో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మనకి మంచి అవకాశం ఇచ్చినటువంటి సందర్భం మనం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలికి ఎంతైనా రుణపడి ఉండవలసి ఉంది ఫస్ట్ దశలో మన గ్రామానికి 27 ఇండ్లు ఒకేసారి ఇవ్వడం మనం చేసుకున్నటువంటి అదృష్టం అనుకోవాలి ఇటువంటి అవకాశాలు మనం దుర్వినియోగం చేయకుండా గృహాలు నాణ్యతగా కట్టుకోవాలని కూటం సభ్యులు వివరించడం జరిగినది అలాగే ఈ పథకంలో గృహాలు రాని కుటుంబాలకు మన రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాలు ఇవ్వడానికి సిద్ధంగా ఉన్నాయి, అని కూటమి సభ్యులు వివరించడం జరిగినది, ఈ కార్యక్రమంలో కూటమి సభ్యులు ముర్లకోటేశ్వరరావు టిడిపి మండల తెలుగు యువత అధ్యక్షులులి అలాగే పొత్తూరు కొండలరావు టిడిపి మండల ప్రధాన కార్యదర్శికూటమి సభ్యులు వంచుల పంచాయితీ టిడిపి గ్రామ కమిటీ అధ్యక్షులు ముర్లభూపతిలి వంచుల పంచాయితీ జనసేన నాయకుడు అరడ కోటి బాబులి పాల్గొన్నారు లబ్ధిదారులు పాల్గొన్నారు

# ఉపాధి హామీ పనిదినాలు సంఖ్య పెంచాలి



**కాకినాడ, నవంబర్ 7 ( నిజం ప్రతినిధి) :** జిల్లాలో ఉపాధి హామీ పని దినాల సంఖ్య పెంచడంతోపాటు గ్రౌండింగ్ పనులు పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు. గురువారం కలెక్టరేట్ లో హౌసింగ్, ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య, సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ గ్రౌండింగ్ పనులు, అంగన్వాడి కేంద్రాలు తాగు నీరు, మరుగుదొడ్లు వసతులు ఏర్పాటు, క్లోరినేషన్ పనులు, డంపింగ్ యార్డులకు అనువైన ప్రదేశాలు గుర్తింపు, మధ్యాహ్నం భోజనం నాణ్యత తనిఖీ, ఆర్వో ప్లాంట్లు పనితిరు వంటి అంశాలపై జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. మున్సిపల్ కమిషనర్లు, ఎంపీడీవోలతో కలిసి క్షేత్రస్థాయిలో వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు, ఏపీడీ, ఏపీవో, డీఈ, ఈఈలతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం పని దినాలు సంఖ్య పెంచేందుకు కృషి చేయాలన్నారు. సీసీ రోడ్లు, సీసీ డ్రైన్స్ పనులపై ప్రత్యేక శ్రద్ధ వహించి గ్రౌండ్ లింక్ పనులు వెంటనే పూర్తి చేయాలన్నారు. జిల్లాలో ఇంటి నిర్మాణ పనులు ప్రారంభించిన ప్రతి గృహం మార్చి నాటికి తప్పనిసరిగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులకు స్పష్టం చేశారు. గృహ నిర్మాణ పనులు ప్రతివారం స్టేజ్ కన్వర్షన్ జరిగేలా చూడాలన్నారు. పజీఆర్ఎస్ లో అందిన వినతులను క్షుణ్ణంగా పరిశీలించి సక్రమమైన పరిష్కారాలు అందివ్వాలన్నారు. జిల్లాలో అన్ని ప్రాంతాల్లో మంచినీటి ట్యాంకుల క్లోరినేషన్ పనులు పూర్తి చేయాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో వెంటనే తాగు నీరు, మరుగుదొడ్ల వసతులు కల్పించాలన్నారు. సమావేశంలో హౌసింగ్ పీడీ ఎన్వీవీ సత్యానారాయణ, డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, జెడ్పీ సీఈవో వీవీవీఎస్. లక్ష్మణరావు, డీపీవో వి.రవికుమారు, సీపీవో పీ.త్రినాథ్, డీఆర్డీఏ ఇంన్చార్జ్ పీడీ కె శ్రీరమణి, మెప్మా పీడీ బి.ప్రియంవద, పంచాయతీ రాజ్, ఆర్డబ్ల్యాఎస్, ఏపీఈ డబ్ల్యాఐడీసీ ఇంజనీరింగ్ అధికారులు ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నవజాత శిశువు రక్షణ బాధ్యత అందరి పైనా ఉంది

## జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 7 :** నవ జాత శిశువు రక్షణ బాధ్యత అందరిపైనా ఉందని జాయింట్ కలెక్టర్ డా. ఎం. జె. అభిషేక్ గౌడ పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ, జిల్లా లీగల్ సెల్ అధారిటీ సంయుక్తంగా శిశు సంరక్షణపై గురువారం నిర్వహించిన అవగాహనా సదస్సుకు అయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుట్టిన బిడ్డ సురక్షితంగా ఆరోగ్యంగా ఉండాలంటే తల్లి గర్భం దాల్చిన దగ్గర నుండి నెలనెలా వైద్య పరీక్షలు చేయించుకున వైద్యుల సలహాలు, సూచనలు పాటించాలని చెప్పారు. ఆసుపత్రి ప్రసవం తల్లిబిడ్డకు క్షేమమని అన్నారు. చిన్న పిల్లల్లో సహజంగా రోగ నిరోధక శక్తి తక్కువగా ఉంటుందని, నవ శిశు జన్మించిన దగ్గర నుండి ఆరు నెలల వరకు తల్లిపాలను పట్టించాలని అన్నారు. ఆరు నెలల తరువాత అదనపు పోషకాహారం బిడ్డకు అందించాలని పేర్కొన్నారు. కొంత మంది తలిదండ్రులు ఆడపిల్లలు పుడితే వదిలి వెళ్లిపోతుంటారిని చెప్పారు. ఆడ బిడ్డైనా మగ బిడ్డైనా సమాన భావం ఉండాలని సూచించారు. పసిపిల్లలకు పసర మందులు వినియోగించకూడదన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులలో ఆధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య పరమైన మౌలిక వసతులను సమకూరుస్తోందన్నారు. నవజాత శిశు సంరక్షణపై గ్రామీణ ప్రాంతాలలో అవగాహన కల్పించాలని సూచించారు.

### ఆసుపత్రి ప్రసవాలు తల్లి బిడ్డకు రక్షణ

ఐటిడి ఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ మాట్లాడుతూ ఆసుపత్రి ప్రసవాలు పెరగాలని అన్నారు. ఆసుపత్రి ప్రసవాల వలన వైద్యుల పర్యవేక్షణలో సుఖ ప్రసవం జరిగి తల్లి బిడ్డ సురక్షితరంగా ఉంటారని చెప్పారు. వైద్యుల సూచనల మేరకు పుట్టిన బిడ్డకు వ్యాక్సినేషన్ (టీకాలు) వేయించాలని సూచించారు. గ్రామాల్లో వ్యాక్సినేషన్పై అవగాహన కల్పించాలని చెప్పారు. గర్భవతులు బర్త్ వెయింటింగ్ హాలులో రెండు వారాలు ఉండి ఆసుపత్రిలో ప్రసవం పొందాలన్నారు. ఆర్ సి హెచ్ పోర్టల్లో గర్భవతులను సక్రమంగా నమోదు చేయడం లేదన్నారు. ఐసిడి ఎస్, వైద్య ఆరోగ్య శాఖ సమన్వయంతో పని చేయాలని చెప్పారు. ప్రభుత్వ పథకాలు, జననీ సురక్ష వంటి పథకాల తల్లులకు వర్తింప చేయాలని పేర్కొన్నారు. ఒన్ స్టాప్ సెంటర్, శిశు సంరక్షణాధికారిని నియ మించడం జరిగిందన్నారు. ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది గిరిజన సంక్షేమ బాలికల ఆశ్రమ పాఠశాలలను సందర్శించాలని ఆదేశించారు. బాలికల సంక్షేమం పై దృష్టి పెట్టాలన్నారు. బాలికల పట్ల అసభ్యకంగా ప్రవర్తిస్తే ఫోక్సో కేసులు నమోదు చేయాలని స్పష్టం చేసారు. పుట్టిన శిశువులను చెత్త కుప్పలు, పొదల్లో వేయకుండా ఐసిడి ఎస్ ఏర్పాటు చేస్తున్న ఊయలలో వేయాలని పేర్కొన్నారు. పిల్లలను దత్తత తీసుకోవాలంటే కారా వెబ్సైట్లో నమోదు చేసుకోవాలన్నారు. టేక్ హెూమ్ రేషన్ సక్రమంగా సద్వినియోగం చేసుకోవాలన్నారు. బాలికల అక్రమ రవాణాపై అప్రమత్తంగా ఉండాలని చెప్పారు. వివాహ వయస్సుపై అవగాహన ఉండాలని అన్నారు. ప్రతీ ఆడబిడ్డ కనీసం డిగ్రీవరకు చదువుకుని ఆతరువాత వివాహం గురించి ఆలోచన చేయాలన్నారు. ఐసిడి ఎస్ పథక సంచాలకులు సూర్యలక్ష్మి మాట్లాడుతూ పుట్టిన బిడ్డల్ని కని తలిదండ్రులకు ఇష్టం లేకపోతే ముళ్ల పొదలలోను, బయట విడిచి పెట్టి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేసారు. ఐసిడి ఎస్ ఆధ్వర్యంలో ఊయలలను ఏర్పాటు చేస్తున్నామని చెప్పారు. త్వరలో ఊయల ప్రాగ్రాం అమలు చేస్తున్నామన్నారు. బిడ్డలను సంరక్షిద్దామని పిలుపు నిచ్చారు. శిశువులను ఊయలలో వేసి వెళితే సంరక్షణ చర్యలు చేపడతామని పొదలలో వేసి వెళ్లడం వలన క్రిమి, కీటకాల భారిన పడి మృతి చెందుతున్నారని అన్నారు. తీసుకోవడానికి సారా కారా వెబ్సైట్లో శిశు గృహాలో ఉన్న పిల్లలను దత్తత నమోదు చేసకోవాలని చెప్పారు. చిన్న పిల్లలకు రక్షణకు పటిష్టమైన చర్యలు చేపడుతున్నామని చెప్పారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. జమాల్ భాషా, ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి సూపరిండెంట్ డా. విశ్వామిత్ర మాట్లాడుతూ పుట్టిన పిల్లలకు తల్లిపాలు మాత్రమే పట్టాలన్నారు. డబ్బా పాలు, ఆవుపాలు వంటి పట్టకూడదన్నారు. తలిపాలతో బిడ్డ ఆరోగ్యంగా ఎదుగుతుందన్నారు. చిన్నపిల్ల సంరక్షణ, వైద్య సేవలపై అవగాహన కల్పించారు. జిల్లాలో నిరక్ష్యరాస్యత ఉన్నందున గ్రామీణ ప్రాంతాలలో పసర మందులు వినియోగిస్తున్నారని అన్నారు. బిడ్డకు అనారోగ్య సమస్య వస్తే వెంటనే ఆసుపత్రికి తీసుకుని వచ్చి వైద్యం అందించాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సిడిపి ఓ ఝాన్సీ లక్ష్మి, సూపరిండెంట్ బలివాడ వేంకటేశ్వర రావు, డి ఎల్ ఎస్ ఎ సభ్యులు టి. ప్రసాదానాయుడు, మిషన్ వాత్సల్య ప్రాగ్రాం అధికారి ఎస్. అశోక్, ఒన్ స్టాప్ సెంటర్ సిబ్బంది, పలువురు తల్లులు పాల్గొన్నారు.






# 14వ రోజు క్లాప్ వాహన డ్రైవర్ల ఆందోళన



**కాకినాడ, నవంబర్ 7 ( నిజం ప్రతినిధి ) :** క్లాప్ వాహన డ్రైవర్ల ఆందోళన 14 రోజుల నుంచి కొనసాగుతుంది. మున్సిపల్ ఆఫీస్ వద్ద చేపట్టిన ఈ ఆందోళన కార్యక్రమాన్ని ఉద్దేశించి సీఐటీయూ కాకినాడ నగర కన్వీనర్ మలక వెంకట రమణ మాట్లాడుతూ రోజులు గడుస్తున్న క్లాప్ వాహన డ్రైవర్లు జీతాలు మాత్రం వేయడంలో అధికారులకు చొరవ చూపించడం లేదని అన్నారు. తక్షణమే కాంట్రాక్టర్ తో మాట్లాడి మూడు నెలల బకాయి జీతాలు చెల్లించే విధంగాను, కట్ చేసిన 9 నెలల పిఎఫ్ ను ఖాతాకు జమ చేసే విధంగాను చర్యలు తీసుకోవాలన్నారు. మూడు సంవత్సరాల కాలం నుంచి క్లాప్ వాహన డ్రైవర్లుగా పనిచేస్తున్న గాని నేటికీ కనీసం గుర్తింపు కార్డులు కూడా ఇప్పించినటువంటి పరిస్థితి కాకినాడ నగరపాలక సంస్థలోనే ఉందని దీనిని బట్టే డ్రైవర్ల పట్ల అధికారులు ఎంత చిన్నచూపు చూస్తున్నారు అనేది తెలుస్తుందని అన్నారు. తక్షణం ఐడెంటి కార్డులు ఇచ్చే విధంగా మున్సిపల్ అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు. మున్సిపల్ ఆఫీసు ముందు ఎంత అరిచి గగ్గోలు పెట్టుకున్న సమస్య పరిష్కరించడం లేదని రేపు నోటికి నల్ల రిబ్బన్ కట్టుకొని మౌనంగా తమ నిరసనను తెలియజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సంతోష్, ఇస్మాయిల్, విక్టర్, కొండబాబు శివశంకర్, గంగాధర్, టి శ్రీను, దుర్గాప్రసాద్, కుమార్, శివ, భైరవ స్వామి, ఆర్ వెంకటేష్, సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.

# అన్నదాతల ఖాతాల్లో అన్నదాత సుఖీభవ సొమ్మును ఎప్పుడు జమ చేస్తారు : పులి ప్రసాద్



**( నిజం న్యూస్ బ్యూరో ) ( కాకినాడ జిల్లా ) జగ్గంపేట నవంబర్ 7 :** అన్నదాత సుఖీభవ కార్యక్రమం ఎప్పుడు అవలంభిస్తారని రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా సౌత్ ఇండియా ఆర్గనైజింగ్ కార్యదర్శి పులి ప్రసాద్ అన్నారు. కేంద్ర ప్రభుత్వం తన వాటా సొమ్మును అన్నదాతల బ్యాంకు అకౌంట్స్ లోకి జమ వేసిందని, రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికింకా అన్నదాత సుఖీభవ కోసం పెదవి ఇప్పడం లేదని ఆయన గురువారం పేర్కొన్నారు. అన్నదాతలకు 20 వేలు ఇస్తామని చెప్పిన కూటమి ప్రభుత్వం, ఇప్పటికింకా ఆ ఊసే ఎత్తడం లేదని, మరి డబ్బులు రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడు వేస్తుందని ఆయన ఈ సందర్భంగా ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో రైతు భరోసా పేరుతో కేంద్ర ప్రభుత్వం 6 వేలు రాష్ట్ర ప్రభుత్వం 6 వేలు ఇచ్చేవారని, ఎన్డీఏ కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత 20 వేలు ఇస్తామని హామీ ఇచ్చినారని, రైతులకు ఎప్పుడు ఆ సొమ్మును తమ ఖాతాలలోకి బదిలీ చేస్తారని ఎదురు చూస్తున్నారని ఆయన వ్యాఖ్యానించారు. త్వరలో జరగబోయే క్యాబినెట్ సమావేశాల్లో అన్నదాత సుఖీభవకు సంబంధించి త్వరగా నిర్ణయాలు తీసుకుని, రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేయాలని పులి ప్రసాద్ డిమాండ్ చేశారు.

# ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులు



**కాకినాడ నవంబర్ 7 ( నిజం ప్రతినిధి ) :** జిల్లాలో ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులని జిల్లా జాయింట్ కలెక్టర్ రాహుల్ మీనా అన్నారు. గురువారం కలెక్టరేట్ లో జేసీ రాహుల్ మీనా పౌరసరఫరాల అధికారులతో కలిసి దీపం-2 పథకంపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,ఉచిత గ్యాస్ సిలిండర్ను బుక్ చేసుకునే ముందు యాక్టివ్ ఎల్పీజి కనెక్షన్, రైస్ కార్డ్ రెండింటికీ లింక్ చేయబడిన గ్యాస్ లబ్ధిదారులందరు ఈకేవైసీ ప్రక్రియ పూర్తి చేయాలన్నారు. ఎల్పీజీ కనెక్షన్ ఉన్న బియ్యం కార్డుదారులందరూ దీపం-2 పథకం కింద 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అర్హులన్నారు. లబ్ధిదారులు ఆధార్ కు అనుసంధానం చేయబడిన ఫోన్ నెంబర్ కు సందేశం వస్తుందన్నారు. ఫోన్ నెంబర్ కు సందేశం రాకపోయిన లబ్ధిదారుల ఆందోళన చెందాల్సిన పని లేద న్నారు. ఎవరైనా వినియోగదారు వారి అర్హత గురించి తెలిసు కోవడానికి టోల్ ఫ్రీ నెంబర్ 1967కు కాల్ చేయాలన్నారు. లేదా సమీపంలోని గ్యాస్ ఏజెన్సీ లేదా పౌరసరఫరాల కార్యాలయాన్ని సంప్రదించాలని ఆయన తెలిపారు. ఆన్లైన్ పీజీఆర్ఎస్ ద్వారా ఫిర్యాదు చేయచ్చాన్నారు. నాలుగు చక్రాల వాహనాలు కలిగి ఉన్న బియ్యం కార్డుదారులు, ప్రభుత్వ ఉద్యోగం, పన్ను చెల్లింపుదారులు, 10 కంటే ఎక్కువ ఏకరాల భూమి కలిగిన సగటున 6 నెలలకు 300 యూనిట్ల కంటే ఎక్కువ కరెంట్ బిల్లు నమోదు అయ్యే లబ్ధిదారుల 3 ఉచిత గ్యాస్ సిలిండర్లకు అనర్హులని జేసీ తెలిపారు. సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి ఎంవీ.ప్రసాద్ ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కాకినాడ ఐడిఎ ఆధ్వర్యంలో"ప్రపంచ కేన్సర్ అవగాహన దినోత్సవం"




**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం ప్రతినిధి ) నంబర్ 7 :** డా: అద్దాల మాట్లాడుతూ" సెప్టెంబరు 2014లో, భారతదేశంలోని కేంద్ర ఆరోగ్య మరియు కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ హర్షవర్ధన్ తొలిసారిగా జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని ప్రారంభించారని, వివిధ రకాల క్యాన్సర్ల తీవ్రత, వాటి లక్షణాలు మరియు చికిత్స గురించి అవగాహన కల్పించే లక్ష్యంతో భారతదేశంలో ప్రతి సంవత్సరం నవంబర్ 7వ తేదీన జాతీయ క్యాన్సర్ అవగాహన దినోత్సవాన్ని నిర్వహించాలని ఒక కమిటీని ఏర్పాటు చేసి నిర్ణయించారని అన్నారు. నోటి కేన్సర్ బారిన పడుతున్న వారి సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతున్నదని,పొగాకు ఉత్పత్తులైన చుట్ట ,బీడీ, సిగరెట్టు, ఖైని వంటి అలవాట్ల కు దూరంగా ఉండాలని కోరారు.ప్రతీ మూడు నెలలకు ఒక సారి దంత పరీక్షలు చేయించుకుంటే మంచిదని అన్నారు. ప్రముఖ ఆంకాలజిష్ట్ డా ప్రసోబ్ కుమార్ మాట్లాడుతూ'' ప్రాథమిక దశలో కేన్సర్ను గుర్తిస్తే సాధారణ జీవితం గడిపే అవకాశం ఉంటుందని మూడు, నాలుగు దశల్లో వస్తే జీవితకాలాన్ని కొంతవరకు పెంచగలమని అన్నారు. పొగాకును నివారించడం ఆరోగ్యకరమైన శరీర బరువును పాటించడం పండ్లు మరియు కూరగాయలతో సహా ఆరోగ్యకరమైన ఆహారం తీసుకోవడం రోజూ శారీరక శ్రమ చేయడం ఆల్కహాల్ వినియోగాన్ని నివారించడం వంటి అలవాట్ల తో మంచి ఆరోగ్యం పొందవచ్చని అన్నారు. ఏ కేన్సర్ అయినా తొలిదశలో గుర్తిస్తే 98 శాతం ప్రాణాలు కాపాడే అవకాశం ఉందని అన్నారు. లక్షణాలు కనిపించకుండానే స్క్రీనింగ్ పరీక్షల్లో కేన్సర్ కణాలను గుర్తించే అవకాశం ఉందని,. దీనిని జీరో స్టేజ్గా చెబుతారని,. ఈ దశలో వ్యాధిని గుర్తిస్తే 99 శాతం వరకు ప్రాణాలను కాపాడవచ్చని తెలిపారు. కొన్ని కేసులను ప్రాథమిక దశలో గుర్తించవచ్చని అన్నారు. ప్రతి సంవత్సరం సుమారు 7 లక్షల కొత్త కేసులు నమోదవుతున్నాయని అన్నారు . మంచి అలవాట్లతో కూడిన జీవనశైలి తో కేన్సర్ ని జయించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమం లో డా నాగేంద్ర, డా సిరాజ్, డా పద్మావతి, డా చైతన్య, భవాని, ప్రజలు పాల్గొన్నారు.

# సోలార్ కుంభ కోనం పై సమగ్ర విచారణ చేపట్టాలి : జి.కె. వీధి మండల కూటమి నేతల డిమాండ్



**గూడెం కొత్త వీధి పత్రిక ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 7 ) :** అప్పటి తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2014-2019 మధ్యలో విశాఖ మన్యం మారుమూల శివారు కొండ ప్రాంతాల ప్రజల గ్రామాలకు విధ్యుత్ వెలుగు లు నింపేందుకు సోలార్ విధ్యుత్ ప్లాంట్లనూ ఏర్పాటు చేసి మారు మూల గ్రామాలకు సోలార్ ద్వారా విధ్యుత్ సౌకర్యం కల్పించిదని అయితే కోట్లాది రూపాయలు విలువ చేసే సోలార్ బ్యాటరీలు, సోలార్ ప్లేట్లు మాయ మయ్యాయని దీనిపై సమగ్ర విచారణ జరిపి సంబంధిత దోషుల నుండి ప్రభుత్వ ప్రజల సొమ్మును రికవరీ చేసి దోషుల పై తగు చర్యలు తీసుకోవాలని జి. కె. వీధి మండల కూటమి నేతలు అయినా మాజీ జిల్లా టీ .డి .పి కార్యదర్శి ముక్కలి. మహేష్ రాష్ట్ర ఎస్టి సెల్ కార్యదర్శి కొర్రా బలరాం బి .జె .పి మండల అధ్యక్షులు వనపల జోగిరాజు దేవరపల్లి సర్పంచ్ సిరిబాల బుజ్జి బాబు జనసేన పార్టీ మండల ఉపాధ్యక్షులు బత్తుల. సిద్దర్థ మార్క్ టీ .డి .పి మండల అధికార ప్రతినిధి మొట్టడం రామకృష్ణ, లకే రామారావు లు డిమాండ్ చేసారు

# రాష్ట్ర దశ దిశను మార్చేది చంద్రబాబే..: "పిల్లి"

## - రిఫరల్ ఐడి సభ్యత్వలలో రాష్ట్రంలో 3 వ స్థానం

## - 15 వేల సభ్యత్వ నమోదు తో జిల్లాలో మొదటి స్థానం



**కాకినాడ జిల్లా కాకినాడ రూరల్ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 7 :** రాష్ట్ర దశ దిశను మార్చేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడేనని కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి అన్నారు. ఇంద్రపాలెం, రేపూరు గ్రామలలో కో ఆర్డినేటర్ పిల్లి సత్యనారాయణ మూర్తి, మాజీ ఎమ్మెల్యే పిల్లి అనంత లక్ష్మి దంపతులు తెదేపా శ్రేణులతో కలిసి టీడీపీ సభ్యత్వ నమోదు చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..ప్రజలు చంద్రబాబు పై నమ్మకంతోనే కూటమి ప్రభుత్వానికి ఘన విజయం చేకూర్చారని అందుకానుగుణంగా చంద్రబాబు నాయకత్వంలో కూటమి నేతలు అద్భుతమైన పాలన అందిస్తున్నారని కొనియాడారు.అనుకనుగుణంగా ప్రజలు టీడీపీ సభ్యత్వం పొందెందుకు ఎంతో శ్రద్ధ కనబరుస్తూ నమోదు చేసుకుంటున్నారని,తమ రిఫరల్ ఐడి ఉపయోగించి సభ్యత్వ నమోదు చేసుకోవడం తో రాష్ట్రంలో 3వ స్థానంలో నిలిచామని ,ఇప్పటికి 15వేలకు పైగా సభ్యత్వాలు నమోదు చేసి జిల్లాలో మొదటి స్థానంలో నిలిచేలా నాయకులు, కార్యకర్తలు ఎంతో శ్రమించారని అన్నారు.చంద్రబాబు నూతన ఒరవడికి శ్రీకారం చూడుతున్నారని ప్రతినెలా ఒకటో తారీఖున అందించే పింఛన్లు ఏదైనా కారణంతో ఆ నెలలో తీసుకోకపోయినా మరుసటి నెలలో రెండు పింఛన్లు కలిపి తీసుకునే విధంగా ప్రకటించడం హర్షించదగ్గ విషయమన్నారు.ఇచ్చిన హామీ నెరవేరస్తూ దీపం 2 పథకం ద్వారా లబ్దిదారుల ఖాతాల్లో సుమారు రూ.20కోట్లు జమ చేసిందన్నారు.2014-18 మధ్య నీరు-చెట్టు పెండింగ్ బిల్లులు చెల్లింపులకు కేబినెట్ ఆమోదం తెలిపిందని,4.57 లక్షల పనులకు సంబంధించి రూ. 331 కోట్లు విడుదల చేయాలని కేబినెట్ నిర్ణయించిందని అలాగే ఎనర్జీఎస్ చట్టం ప్రకారం 12% వడ్డీ ఇవ్వాలనే అంశంపైనా కేబినెట్ చర్చించిందన్నారు.ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తున్న కూటమి ప్రభుత్వం క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలు ప్రారంభిస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# గ్రామాలలో పక్కదారి పడుతున్న ప్రజా సమస్యలు

**- ఆధిపత్య పోరులో స్థానిక ప్రజా నేతలు**
**- సమస్యలపై చోద్యం చూస్తూ.. స్పందించని ప్రభుత్వ అధికారులు**





**నిజం న్యూస్ బ్యూరో ( కాకినాడ జిల్లా ) నవంబర్ 7 :** కాకినాడ జిల్లా, అనపర్తి నియోజకవర్గం, పెదపూడి మండలం, కాండ్రేగుల గ్రామంలో సమస్యలు నిలువుటద్దంలా కనిపిస్తున్నాయి. స్థానికంగా ప్రజా సమస్యలు చూడవలసిన ప్రజా ప్రతినిధులు స్థానికంగా ఉన్న సమస్యలు గాలికి వదిలేసి ఆధిపత్య పోరులో కొట్టుమిట్టాడు తున్నారు. సమస్యలను సరిదిద్ద వలసిన, రెవెన్యూ, పంచాయతీ, మండల అధికారులు చోద్యం చూస్తూ, నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహార శైలిలో మూలుగుతున్నారు. కాండ్రేగుల గ్రామంలో, గతంలో ఎప్పుడో కొన్ని సంవత్సరాల క్రితం 5 బావులు తవ్వించుటకు గాను గ్రామ పంచాయతీకి %=o% 2,00,000/- లక్షల రూపాయలు గ్రాంట్ వచ్చిందని, స్థానిక సామాజిక కార్యకర్త, ప్రముఖ న్యాయవాది రవి గురువారం పత్రికా ముఖంగా తెలిపారు. కాండ్రేగుల గ్రామంలో, నూకాలమ్మ తల్లి గుడి సమీపంలో శివాలయం ఉందని, కార్తీక మాసం సందర్భంగా గుడికి వెళ్లే స్థానిక మహిళలు, భక్తులకు స్నానాలు ఆచరించే విధంగా స్మశాన వాటిక ఆవరణలో ఒక బావి ఉండేదని, సదరు బావిని స్థానిక గ్రామస్థులు అతి ముఖ్యమైన బావిగా భావించి, గ్రామంలో ఎవరైనా చనిపోతే ఆ కార్యక్రమం నిమిత్తం దహన సంస్కారాలు చేసి వచ్చే వారు, శివాలయానికి వెళ్లే భక్తులు ఆ యొక్క బావి దగ్గర స్నానాలు చేసే వారని సామాజిక కార్యకర్త రవి తెలిపారు. ఇలాంటి ముఖ్య అవసరాలను తీరుస్తున్న సదరు బావిని మరొక్క 2 రోజులలో కార్తీక మాసం ప్రారంభం కానున్న సమయంలో గ్రామ సర్పంచ్ మరియు, ఉమ్మడి కూటమికి చెందిన కొందరు వ్యక్తులు కలసి పూడ్చి వేసారని ఆయన వివరించారు. గ్రామస్తులు కొందరు వచ్చి సామాజిక వేత్త రవిని అడిగే వరకు తనకు బావిని పూడ్చి వేసిన విషయం తెలియదని పేర్కొన్నారు. సదరు విషయమై స్థానిక సచివాలయ సెక్రటరీని ప్రశ్నిస్తే, సదరు బావిని పూడ్చి వేసిన విషయం ఏమాత్రం తనకు తెలియదని తెలిపారని, సదరు బావిని పూడ్చి వేయడంతో ప్రజలు గగ్గోలు పెడుతున్నారని, ఉమ్మడి కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు నిందిస్తున్నారని ఆయన తెలిపారు. కార్తీక మాసంలో శివాలయానికి వెళ్లేవారు స్నానాలు చేయుటకు అవకాశం లేకుండా పోయిందని ఆయన వాపోయారు. దహన సంస్కార కార్యక్రమానికి వెళ్లిన వారికి స్నానాలు చేయుటకు అవకాశం లేకుండా చేసారని, గ్రామస్తులు తమ వ్యధను వ్యక్తికారిస్తున్నారని, గ్రామానికి ఇంత ముఖ్యమైన అవసరాలను తీరుస్తున్న బావిని పూడ్చి వేయడానికి వెనుక కారణాలు ఏమిటో తెలపలని ఆయన అన్నారు. సదరు బావిని పూడ్చిన వారి చేతనే, పూడ్చిన బావిని తిరిగి తవ్వించి, స్థానిక గ్రామస్థులకు అటు అధికారులు, ఇటు కూటమి ప్రభుత్వం ఉన్నత నేతలు స్పందించి, గ్రామస్థులు పడుతున్న వేతలు తీర్చి, తప్పుడుగా నడచుకొని బావిని పూడ్చి వేసిన వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. సదరు విషయంలో ఎవరు పట్టించుకోని నేపథ్యంలో, స్థానిక గ్రామ ప్రజల కోసమై సదరు విషయంపై చట్టరీత్యా చర్యలకై ఉపక్రమిస్థానని ఆయన ఈ సందర్భంగా ఆయన తెలిపారు.

# దీపం 2.0 ఉచిత గ్యాస్ నమోదు గడువు మార్చి 31

## జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె.అభిషేక్ గౌడ



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబరు 7 :** పేదలకు ఆర్థికంగా మేలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న దీపం 2.0 ఉచిత గ్యాస్ పొందడానికి వచ్చే మార్చి 31 లోగా లబ్దిదారులు ఇకెవైసి చేసుకోవాలని జాయింట్ కలెక్టర్ డా. ఎం.జె. అభిషేక్ గౌడ స్పష్టం చేసారు. ఉచిత గ్యాస్ పంపిణీ ఇకెవైసీపై గురువారం ఆయన కార్యాలయంలో విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. అర్హులైన లబ్దిదారులకు ఏడాదికి మూడు గ్యాస్ సిలెండర్లు సరఫారా చేస్తారని చెప్పారు. లబ్దిదారులకు ఆధార్ కార్డు, రైస్ కార్డు, ఎల్.పి.జి కనెక్షను ఉండి ఇకెవైసీ చేసుకోవాలని పేర్కొన్నారు. గ్యాస్ డోర్ డెలివరీ సిబ్బంది తో ఇకెవైసీ చేసుకునే అవకాశం ఉందన్నారు. లబ్దిదారులు ముందుగా నగదు చెల్లించి గ్యాస్ సిలెండర్ విడిపించుకోవాలని చెప్పారు. సిలెండర్ తీసుకున్న తరువాత 48 గంటల్లో లబ్దిదారుల ఖాతాలో నగదు జమ చేయడం జరుగుతుందన్నారు. దీపం, సి ఎస్ ఆర్, సాదారణ కనక్షన్లు, ఉజ్వల్ కనక్షన్లు కలిగిన లబ్దిదారులకు దీపం పథకం 2.0 ఉచిత గ్యాస్ పంపిణీ వర్తింప చేస్తామన్నారు. ఏప్రిల్ నెల నుండి జూలై వరకు 1, ఆగస్టు నుండి నవంబరు వరకు 1, డిసెంబరు నుండి మార్చి నెల వరకు 1 సిలెండరును సరఫారా చేయడం జరుగుతుందన్నారు. జిల్లాలో 23 గ్యాస్ ఏజెన్సీల పరిధిలో 2 లక్షల 28 వేల 955 గ్యాస్ కనక్షన్లు ఉన్నాయని అన్నారు. ఇప్పటి వరకు 1లక్ష 46 వేల 508 మంది లబ్దిదారులకు ఇకెవైసీ చేయడం జరిగిందని పేర్కొన్నారు. జిల్లాలో 34 ఇకెవైసీ నమోదు కేంద్రాలను ఏర్పాటు చేసామని చెప్పారు. అవసరమైన చోట అదనపు కేంద్రాలను ఏర్పాటు చేస్తామని తెలియజేసారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి ఎస్ ఓ బి. గణేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# రాజమండ్రి విమానాశ్రయం లో తుపాకీ తుటాల కలకలం




**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 7..( నిజం న్యూస్ ) :** రాజమండ్రి ఎయిర్ పోర్ట్ లో తుపాకీ తుటాల కలకలం సంచలనం రేపింది. పాసెంజర్ బ్యాగ్ లను స్కానింగ్ చేసే సమయంలో తుపాకీ తుటాలను గు ఎస్పీఎఫ్ పోలీసులు గుర్తించారు. ఈ సందర్భంగా ఆరు తుటాలు స్వాధీనం, పాసెంజర్ ను కోరుకొండ పోలీసు స్టేషన్ కు తరలించినట్లు సమాచారం. పాసెంజర్ రాజమండ్రి ఎయిర్ పోర్ట్ నుండి హైదరాబాద్ వెళుతున్న క్రమంలో బ్యాగ్ లో తుటాలను పట్టుకున్న పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# లాభాపేక్ష లేని సంస్థలకు దరఖాస్తులు ఆహ్వానం : కలెక్టర్ ఎఎస్ దినేష్ కుమార్



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబర్ 7 :** అల్లూరి సీతారామరాజు జిల్లా లో పనిచేస్తున్న అన్ని ఎన్ జి ఒ లు, సిఎస్ ఆర్ మంజూరు చేసే కంపెనీలు మరియు లాభాపేక్ష లేని సంస్థల నుండి జిల్లా పరిపాలనలో చేరి అర్థవంతమైన మార్పును సృష్టించేందుకు ఆహ్వానిస్తున్నామని జిల్లా కలెక్టర్ ఎ ఎస్ దినేష్ కుమార్ గురువారం ఒక ప్రకటన లో తెలిపారు. ఈ ఫోరమ్ కు జాయింట్ కలెక్టర్ డాక్టర్ అభిషేక్ గౌడ్ అధ్యక్షత వహిస్తారని పేర్కొన్నారు. ఈ ప్రక్రియ లో భాగంగా అల్లూరి సీతారామరాజు జిల్లాలో పనిచేస్తున్న లాభాపేక్షలేని స్వచ్ఛంద సంస్థలు ఈ ఎన్ జి ఒ ఫోరమ్ లో చేరడానికి స్వాగతిస్తునమని పెర్కున్నారు. ఈ నెల 8 తేది నుండి రిజిస్ట్రేషన్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రారంభమవుతుందిని చెప్పారు. నవెూదు చేసుకోవడానికి 20 తేది వరకు గడువు వుందిని చెప్పారు. రిజిస్టరేషన్ల కోసం అన్ని లాభాపేక్ష లేనివారు చెల్లుబాటు అయ్యే ఎన్ జి ఒ దర్పన్ రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలిని , ఏదైనా ప్రభుత్వం నుండి గతం లో గ్రాంట్ పొందిఉండాలని పెర్కున్నారు. స్వచ్ఛంద సంస్థలు గత రెండు సంవత్సరాలుగా జిల్లాలో చురుకుగా నిమగ్నమై ఉండాలి పెర్కున్నారు. ఏవైనా సందేహాల కోసం నారాయణరెడ్డిని 8106797474 మొబైల్ నెంబర్ లో సంప్రదించాలని సూచించారు.

# జిల్లా అగ్నిమాపక అధికారిగా సాయి రాజేష్ బాధ్యతలు స్వీకరణ



**కాకినాడ జిల్లా కాకినాడ సిటీ ( నిజం ప్రతినిధి ) నవంబర్ 7 :** అగ్నిమాపక అధికారిగా పి.వేంకట సాయి రాజేష్ గురువారం బాధ్యతలు స్వీకరించారు. శ్రీకాకుళంకు చెందిన ఆయన 2022బ్యాచ్ గ్రూపు-1 అధికారిగా రాష్ట్ర అగ్నిమాపక శాఖకు ఎంపికయ్యారు.పదవ తరగతి వరకు శ్రీకాకుళం లో,ఇంటర్మీడియట్, బిటెక్ వరకు హైదరాబాద్ లో చదివానని, గ్రూపు-1ఎంపిక అనంతరం సత్తెనపల్లి, విశాఖపట్నం లో శిక్షణ పొందానని తెలిపారు.ఇదే తన తొలి పోస్టింగ్ అని అన్నారు. జిల్లా అధికారుల సూచనలు, 7అగ్నిమాపక కేంద్రాల లోని అధికారులు, సిబ్బంది సహకారంతో విధులు నిర్వహిస్తానని తెలిపారు.సిబ్బంది సమస్యలు పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. తల్లిదండ్రులు, సోదరునితో కలిసి కార్యాలయంకు వచ్చిన డిఎఫ్ఓ సాయి రాజేష్ కు ఎడిఎఫ్ఓ లు వి.సుబ్బారావు, యేసుబాబు, కొమర రాముడు,పలువురు ఎడిఎఫ్ఓలు సూపరింటెండెంట్ జిఎస్ఎ. వినాయక్, కార్యాలయం సిబ్బంది తదితరులు స్వాగతం పలికారు. అనంతరం జిల్లా కలెక్టర్, జేసీ, డీఆర్వో లను మర్యాదపూర్వకంగా కలిశారు.



# పర్యాటక కేంద్రాలలో డస్ట్ బిన్లు ఏర్పాటు : ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా పాడేరు నవంబర్ 7 :** పర్యాటక ప్రాంతాల్లో డస్ట్ బిన్లు ఏర్పాటు చేయాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వి. అభిషేక్ ఆదేశించారు. గురువారం ఐటీడీఏ కార్యాలయం నుండి పాడేరు,అనంతగిరి, అరకు వ్యాలీ, చింతపల్లి తాసిల్దార్లు, ఎంపీడీవోలతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పర్యటన ప్రాంతాల్లో పారిశుధ్యం మెరుగుపరచాలని సూచించారు. పర్యాటకులు ప్లాస్టిక్ సంచులు, వాటర్ బాటిల్స్ వెంట తీసుకు రాకుండా నియంత్రించాలని చెప్పారు. ప్లాస్టిక్ ను నియంత్రించి పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి ఎం. వెంకటేశ్వరరావు, డివిజనల్ పంచాయతీ అధికారి పిఎస్ కుమార్, తాసిల్దార్ లు, ఎంపీడీవోలు తదితరులు పాల్గొన్నారు.

# తహసీల్దార్ ను మర్యాద పూర్వకంగా కలిసిన జీకే వీధి మీడియా మిత్రులు



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా , నవంబర్ 7 :** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండల తాహసిల్దార్ గా బాధ్యతలు స్వీకరించిన బి. రామకృష్ణను గూడెం కొత్త వీధి మండల విలేకరులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ రామకృష్ణ విలేకరులతో మాట్లాడుతూ మీడియా ద్వారా ప్రజలకు ముటేషన్స కొరకు అవగాహన కల్పించాలని భూ సంబంధమైన సమస్యలు, ముటేషన్స్ వంటివి ఏమున్నా తన దృష్టికి తీసుకువస్తే పరిష్కారానికి కృషి చేస్తామని, ప్రజలకు ఎప్పుడు అందు బాటులోనే ఉంటామని తెలిపారు. తాహసిల్దార్ ను కలిసిన వారిలో సాయం రమణ( అఖండ భూమి ) బండి ధారబాబు( ఆంధ్రజ్యోతి), సమిరెడ్డి విజయ్(వార్త), మాదిరి చంటిబాబు(పెన్ పవర్), పసుపులేటి రామ్మోహన్( సాక్షి)తదితరులు పాల్గొన్నారు.

# షెడ్యూల్డ్ ఏరియాలో ఉద్యోగాలు స్థానిక గిరిజనలతోనే భర్తీ చేయాలి : ఆదివాసీ జెఏసి

## ముఖ్యమంత్రికి ఆదివాసీ జెఏసి వినతిపత్రం



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ పత్రిక ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా (నవంబర్ 7 ) :** షెడ్యూల్డ్ ప్రాంతంలో ఉద్యోగాలు స్థానిక గిరిజనలతోనే భర్తీ చేయాలని మండల తహశీల్దార్ ద్వారా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకి ఆంధ్రప్రదేశ్ ఆదివాసీ జెఏసి రాష్ట్ర వైస్ చైర్మన్ మొట్టడం రాజబాబు,జికె వీధిమండల కన్వీనర్ కొర్ర బలరాం,ప్రధాన కార్యదర్శి బత్తుల సిద్దార్థ మార్క్,మండల సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు లకే రామచంద్రుడు,అఖిల భారత ఆదివాసీ ఉద్యోగుల సమాఖ్య రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కొర్ర మల్లేశ్వరరావు వినతిపత్రం పంపించారు.వివరాల్లోకి వెళ్తే 5వ షెడ్యూల్ ప్రాంతము,ఆర్టికల్ 244(1) పేరా 5(1) లో మార్పులు చేర్పులు చేసి,షెడ్యూల్ ఏరియాలో ఉపాధ్యాయ మరియు ఇతర ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేయుటకు గిరిజన సలహా మండలి(టిఏసి)తీర్మానాన్ని చేయుటకు తగిన సహాయ సహకారాలు చేయమని కోరారు.ఏజెన్సీ 5 వ షెడ్యూల్ ప్రాంతంలో నివసిస్తున్న అన్ని రంగాలలో బాగా వెనుక బడిన ఆదివాసి ప్రజలను అభివృద్ధి పదంలో తీసుకురావటం కొరకు ఏజెన్సీ ప్రాంతంలో ఐటిడిఏలు ఏర్పాటు, గురుకుల పాఠశాలలు మరియు కాలేజీలు ఏర్పాటు,బెస్ట్ ఎవైబుల్ స్కూల్ ఏర్పాటు మరియు స్థానిక గిరిజన అభ్యర్థులతో లోకల్ క్యాడర్ పోస్టులు భర్తీ కొరకు 29 జిఓలు వివిధ ప్రభుత్వ 25 శాఖలకు సంబంధించి ఇచ్చి ఉన్నారని, 1986 నుండి 2000 సంవత్సరం వరకు స్వర్గీయ ఎన్టీరామారావు,నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిల కాలంలో జరిగి ఉన్నాయని ,స్వర్గీయ ఎన్టీరామారావు జిఓ 275ని1986 సంవత్సరంలో నారా చంద్రబాబు నాయుడు జిఓ 3 ముఖ్యమంత్రిలుగా ఉన్న సమయంలో ఇచ్చి ఉన్నారని,ఈ జిఓల ద్వారా ఏజెన్సీ ప్రాంతంలో ఉన్న లోకల్ క్యాడర్ ఉపాధ్యాయ ఉద్యోగాలు స్థానిక గిరిజన అభ్యర్థులతో భర్తీ చేసినారు. గౌరవ సుప్రీంకోర్టు వారు ఆర్టికల్ 244(1) పేరా 5 (1) ప్రకారం రాజ్యాంగంలో ఉన్న అధికారం చట్టాలలో మార్పులు చేర్పులు చేసుకొని షెడ్యూల్ ఏరియా ప్రాంతానికి నోటిఫికేషన్ ద్వారా వర్తింప చేయవచ్చు కానీ జిఓ నెం 3 రూల్స్ లో మార్పు చేసినందున ఈ జిఓను సుప్రీంకోర్టు కొట్టి వేయడం జరిగింది.భారత రాజ్యాంగం ఆర్టికల్ 244 పార్ట్ X షెడ్యూల్డ్ మరియు ట్రైబల్ ఏరియాస్ ఆర్టికల్ 244(1),5 వ షెడ్యూల్ ప్రాంతాలు మరియు షెడ్యూల్డ్ తెగల పరిశీలన మరియు నియంత్రణకు సంబంధించిన నిబంధనలు ఈ షెడ్యూల్ ప్రాంతముకు సంబంధించి ఈ ప్రాంత గిరిజనల సంక్షేమం మరియు అభివృద్ధి కొరకు గిరిజన సలహా మండలి ద్వారా తీర్మానాలు చేస్తారు. పేరా 5(1) అనుసరించి పార్లమెంట్ చట్టాలను కానీ, రాష్ట్ర శాసన సభ చట్టాలను కానీ తగిన మార్పులు చేర్పులతో గవర్నర్ ఈ ప్రాంతానికి నోటిఫికేషన్ ద్వారా వర్తింపచేస్తారు. 5 వ షెడ్యూల్ ప్రాంతంలో ఉపాధ్యాయ ఉద్యోగాల భర్తీ నిమిత్తం గవర్నర్ నిర్ణయం తీసుకొనుటకు గిరిజన సలహా మండలి తీర్మానం కొరకు ఫైల్ పంపియున్నారు. ఈ విషయం గిలిజన సలహా మండలి వద్ద పెండింగ్ లో ఉన్నది. ఈ ప్రక్రియ షెడ్యూల్ ప్రాంత ఆదివాసీల అభివృద్ధి కాంక్ష, లక్ష్యము నెరవేరుట కొరకు పేరా 5(1) ఎక్స్పెన్షన్ మరియు మోడిఫికేషన్ చేయించాలని వినతి పత్రంలో కోరారు.

# ట్రాక్టర్ ద్వారా తగిన ధ్రువ పత్రంతో ఇసుకను ఉచితంగా తీసుకుని వెళ్లవచ్చు : కలెక్టర్ పి ప్రశాంతి



**తూర్పుగోదావరి జిల్లా ( రాజమండ్రి ) నవంబర్ 7..( నిజం న్యూస్ ) :** అర్బన్ వినియోగదారులకు కోటిలింగాల, ధవళేశ్వరం గాయత్రీ ర్యాంపు ఇసుక లభ్యత అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి గురువారం రాత్రి ఒక ప్రకటనలో తెలిపారు..నిర్మాణ పనులకు అను గుణంగా ఇసుకను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకున్నట్లు, ట్రాక్టర్లు ద్వారా నేరుగా ఇసుకను తీసుకొని వెళ్ళ అవకాశం ఉందన్నారు. జిల్లాలో కొత్తగా కొవ్వూరు డివిజన్ పరిధిలో మరో ఎనిమిది డిసిల్టేషన్ పాయింట్స్ లో 7,21,500 మెట్రిక్ టన్నుల ఇసుకను శుక్రవారం నుంచి అందుబాటులో తీసుకొని రావడం జరుగుతోందని పేర్కొన్నారు. జిల్లాలో 16 ఓపెన్ రిచ్ లు ద్వారా 11,13,450 మెట్రిక్ టన్నులు అందుబాటు లో ఉంచినట్లు తెలిపారు. ఇప్పటికే జిల్లాలో 22 డిసిల్టేషన్ పాయింట్స్ లో 4,95,000 మెట్రిక్ టన్నులు అందుబాటులొ ఉంచినట్లు, అందులో కొవ్వూరు డివిజన్ పరిధిలో ఆరు రిచ్ లలో 2,52,500 మెట్రిక్ టన్నులు, రాజమహేంద్రవరం డివిజన్ పరిధిలో 16 రీచ్ లలో 2,43,500 మెట్రిక్ టన్నులు ఉన్నట్లు తెలిపారు.రాజమహేంద్రవరం అర్బన్ ప్రాంతంలోని వినియోగదారులకు కోటిలింగాలు, ధవళేశ్వరం గాయత్రి రిచ్ లలో ఇసుకను అందుబాటులో ఉంచామని కలెక్టరు ప్రశాంతి తెలియ చేశారు.జిల్లాలో కొత్తగా అందుబాటులోకి తీసుకుని వస్తున్న ఎనిమిది పాయింట్స్ లలో వాడపల్లి రీచ్ లో 60 వేలు ఎమ్ టి లు , ఔరంగాబాద్ రెండు రిచ్ లలో 90 వేలు ఎమ్ టి లు , ఎరినమ్మ రీచ్ లో 37,500 ఎమ్ టి లు , , కొవ్వూరు లో 15 వేలు ఎమ్ టీ లు, , దండగుంట రేవు లో 45 వేల మెట్రిక్ టన్నులు అందుబాటులొ ఉందని పేర్కొన్నారు. ట్రాక్టర్లు ద్వారా ఇసుకను నేరుగా తీసుకుని వెళ్ళ వొచ్చునని కలెక్టర్ పి. ప్రశాంతి తెలిపారు. ఇంటి నిర్మాణం చేపట్టడం కోసం ఇంటి ప్లాన్ తోను, ఇతర ఇంటి మరమ్మత్తు పనులకు సంబంధించి గ్రామ రెవెన్యూ అధికారి ద్వారా ధృవపత్రం పొంది ఇసుకను తీసుకుని వెళ్ళవచ్చునని తెలిపారు.

# కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన జనరల్ హౌసింగ్ నిర్మాణానికి యూనిట్ కాస్ట్ ఐదు లక్షల పెంచాలి

**- గృహ నిర్మాణానికి యూనిట్ కాస్ట్ సరిపోక అప్పులు బారిలో పడుతున్న లబ్ధిదారులు**
**- ఆదివాసి గిరిజన సంఘం డిమాండ్**



**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ పత్రిక ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 7) :** గూడెం కొత్త విధి న్యూస్ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు, చేసిన,పిఎం జన్మన్, జనరల్, హౌసింగ్ కి యూనిట్ కాస్ట్,5, లక్షలుకి పెంచాలి. అని ఆదివాసి గిరిజన సంఘం, డిమాండ్.అల్లూరి సీతా రామరాజు జిల్లా, జికవీది మండలం హౌసింగ్ ఆఫీసు ముందు ఆదివాసీ గిరిజన సంఘం మండల అధ్యక్షుడు కొర్ర బాలయ్య, సత్యనారాయణ, అధ్వర్యంలో హౌసింగ్ లబ్దిదారులు తో, నిరసన తెలిపారు.ఈసందర్బంగా బాలయ్య, మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు, పిఎం జన్మన్ , జనరల్ హౌసింగ్ కి, ఇస్తున్న, యూనిట్ కాస్ట్,సరి పోక, లబ్దిదారులు, అప్పులతో,కొట్టిమిట్టాడుతున్నారని అన్నారు.ప్రస్తుతం పెరుగుతున్న రేట్లు కి ఇచ్చె యూనిట్ కాస్ట్ ఏమాత్రం సరి పోవడం లేదని అన్నారు. కావున కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెరుగుతున్న రేట్లుకి అనుగుణంగా, యూనిట్ కాస్ట్ ఒక్కొక ఇంటి 5లక్షలు కేటాయించాలని కోరారు. అలాగే గత ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ ద్వారా, ప్రతి సర్వే, గ్రామానికి వెళ్ళి చూస్తే,ఈ ప్రభుత్వం వాలంటరీ వ్యవస్థ, రద్దు చేయడం తో, లబ్ది దారులు, ప్రుపులు పట్టుకొని ఆఫీసు చుట్టూ తిరుగుతున్నారు అని అన్నారు. ఈ కార్యక్రమం లో వివిధ గ్రామాల హౌసింగ్ లబ్దిదారులు పాల్గొన్నారు.

# ఇటు మానవసేవ అటు మాధవసేవ ఇదీ నా అదృష్టం

**- ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన అవకాశం**
**- 8వ తేదీ టిటిడి సభ్యుడిగా ప్రమాణ స్వీకారం**
**- జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ వెల్లడి**




**కాకినాడ జిల్లా, తిరుపతి జిల్లా, తిరుమల, జగ్గంపేట , ( నిజం ప్రతినిధి ) నవంబర్ 7 :** ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, ఎన్డీఏ ప్రభుత్వం వల్ల ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అదృష్టం తనకు దక్కిందని జగ్గంపేట ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ స్పష్టం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి అధ్యక్షునిగా బి ఆర్ నాయుడు, మరి కొంతమంది పాలకమండలి సభ్యుల ప్రమాణ స్వీకారానికి నెహ్రూ హాజరయ్యారు. ఈసందర్భంగా జ్యోతుల నెహ్రూ మాట్లాడుతూ, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు సార్వత్రిక ఎన్నికలలో జగ్గంపేట తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా తనకు అవకాశం ఇచ్చారని, తెలుగుదేశం ఎన్డీఏ సహకారంతో ఎమ్మెల్యేగా గెలిచానని, తద్వారా ప్రజాసేవ చేసుకునే అవకాశం చంద్రబాబునాయుడు కల్పించారని ఆయన తెలియజేశారు. అదేవిధంగా జగ్గంపేట ఎమ్మెల్యేగా ఉన్న తనకు తిరుమల తిరుపతి దేవస్థానం ట్రస్ట్ బోర్డ్ మెంబర్ గా అవకాశం కల్పించి, మాధవసేవ చేసుకునే అదృష్టం కూడా చంద్రబాబు కల్పించారని ఆయన తెలియజేశారు. ఇటు మానవసేవ అటు మాధవసేవ చేసుకునే అవకాశం దక్కిందని, ఇంతకంటే ఏం కావాలని ఆయన అన్నారు. తాను టీటీడీ పాలకమండలి సభ్యుడిగా ఎనిమిదో తేదీ ప్రమాణస్వీకారం చేస్తానని నెహ్రూ వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా, అక్కడున్న అవసరాల మేరకు నాపాత్ర ఉంటుందన్నారు. బోర్డు సభ్యుడుగా తాను ఒక్కడినే ఏదో చేచేస్తాను అని అనడం సరైన చర్య కాదన్నారు. సమైక్యంగా, సమన్వయంతో వెళ్ళినప్పుడే తిరుమల ప్రక్షాళన, అభివృద్ధి జరుగుతుందని ఆయన అభిప్రాయ వ్యక్తం చేశారు. తిరుమల తిరుపతి దేవస్థానం అంటే తనకు ఎంతో మక్కువ అని, తాను ఒక సామాన్య భక్తుడిగా తిరుమల శ్రీవారి దర్శనం భాగ్యం కలిగిన స్థాయి నుండి విఐపి ప్రోటోకాల్ తో ఆ భగవంతుని దర్శనం భాగ్యం దక్కించుకున్న సందర్భం వరకు ఉందన్నారు. తిరుమలపై క్రింది స్థాయి నుంచి మంచి, చెడు తనకు తెలుసునని, తిరుమలపై ఉన్న అవగాహన మేరకు ప్రక్షాళనలో సభ్యుడిగా తన భాగస్వామ్యం ఉంటుందన్నారు. ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్, నెహ్రూ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్ నుండి ఎంఈఓ లను మినహాయించాలి

**ఆర్‌జెడి కి వినతి అందచేసిన**
**ఎంఈవో అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం**



**పార్వతీపురం, నవంబరు 7 ( నిజం చెపుతాం ప్రతినిధి ) :** సమగ్ర శిక్ష ఆధ్వర్యంలో ఆరు రోజులపాటు నిర్వహించే స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్ ప్రోగ్రాం నుంచి మండల విద్యాశాఖ అధికారుల కు మినహాయింపు కల్పించాలని కోరుతూ విశాఖపట్నం ఆర్జెడి విజయ్ భాస్కర్ కు వినతి పత్రం అందజేసినట్లు ఎంఈఓ 1 అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం తెలిపారు. క్షేత్రస్థాయిలో ఎంఈఓ లు అతి ముఖ్యమైన అపార్ ఆన్లైన్ నమోదు కార్యక్రమం, ఎస్ ఏ 2 పరీక్షల నిర్వహణ మరి ముఖ్యంగా పాఠశాలల తనిఖీలు తదితర విద్యా శాఖ కార్యక్రమాలను ఎంఈఓ లు పర్యవేక్షించి జిల్లా రాష్ట్రస్థాయి అధికారులకు సమాచారం అందజేయాల్సి ఉంటుందన్నారు. ఈ తరుణంలో స్కూల్ లీడర్ షిప్ ట్రైనింగ్ కార్యక్రమాలకు ఎంఈవో లను హాజరుకావాలని ఉత్తర్వులు ఇవ్వడం ఇబ్బందికరంగా ఉందన్నారు. మండల స్థాయిలో విద్యా కార్యక్రమాల అమలు కు ఆటంకం కలుగుతుందన్నారు. వాస్తవానికి స్కూల్ లీడర్షిప్ ట్రైనింగ్ ఉపాధ్యాయులకు సంబంధించినదని, పర్యవేక్షణ అధికారులైన ఎంఈఓలకు ఈ శిక్షణ ఆవశ్యకత లేదన్నారు. ఇదే విషయాన్ని సమగ్ర శిక్ష ఎస్ పి డి గారికి కూడా తెలియజేయడం జరిగిందని, అదేవిధంగా ఆర్జెడి గారిని కలిసి వినతి పత్రం అందచేసినట్లు తెలిపారు. ఈ విషయమై ఎస్పిడి గారికి తెలియజేసి తగిన చర్యలు తీసుకుంటామని ఆర్జెడి హామీ ఇచ్చారని రాష్ట్ర అధ్యక్షుడు సామల సింహాచలం పేర్కొన్నారు.

# ఎ.వేమవరం పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్న సర్పంచ్ జక్కంశెట్టి.చంటి



**పశ్చిమ గోదావరి జిల్లా ( నిజం న్యూస్ ):** పశ్చిమ గోదావరి జిల్లా ఎ.వేమవరం గ్రామ పంచాయతీ అభివృద్ధికి విశేష కృషి చేస్తున్నారు సర్పంచ్ జక్కంశెట్టి.చంటి.నిరంతరం పంచాయితీలో పర్యటిస్తూ ఎక్కడ ఏ సమస్య ఉన్నా వెంటనే పరిష్కరిస్తున్నారు ఆయన.గ్రామాలు అభివృద్ధి చెందితేనే దేశం అభివృద్ధి చెందుతుందని భావించిన సర్పంచ్ చంటి తన సొంత నిధులను సైతం వెచ్చించి పంచాయతీని అభివృద్ధి బాటలో పయనింప చేస్తున్నారు.పంచాయతీలో ఎవ్వరికి ఏ కష్టం వచ్చినా వెంటనే నేనున్నానంటూ ముందుకెళ్ళి ఆదుకుంటారు సర్పంచ్ చంటి.అందుకే ఆయనను అక్కడ ప్రజలు గుండెల్లో పెట్టుకొని చూసుకుంటున్నారు.త్రాగునీరు పుష్కలంగా అందేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన.అలాగే పారిశుధ్యం విషయంలో ఎక్కడా రాజీపడకుండా పంచాయతీ ని క్లీన్ అండ్ గ్రీన్ గా తీర్చిదిద్దుతున్నారు సర్పంచ్ చంటి.అలగే పంచాయితీలో వీధి దీపాలు చక్కగా వెలిగేలా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన.ప్రభుత్వ పథకాలు సకాలంలో ప్రజలకు అందేలా చూస్తున్నారు సర్పంచ్ చంటి.పంచాయతీలో ఎప్పటికప్పుడు వైద్య శిబిరాలు





ఏర్పాటు చేయిస్తూ ప్రజల ఆరోగ్యం కోసం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు ఆయన.ఎప్పుడూ చిరునవ్వుతో ఉంటూ ప్రతీ ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ అందరినీ తమ కుటుంబ సభ్యులు గా భావిస్తూ వారికి అన్ని విషయాల్లో అండగా నిలుస్తున్నారు సర్పంచ్ చంటి.పంచాయతీ అభివృద్ధికి ఇంతలా కృషి చేస్తూ, ఆదర్శ పంచాయతీగా తీర్చిదిద్దేందుకు నిరంతరం పాటుపడుతున్న సర్పంచ్ జక్కంశెట్టి.చంటి ని ఎంతో మంది అభినందిస్తున్నారు.

# వెలుగు వివోల సమస్యలపై మండలలో ఏపీఎం, ఎంపీడీవో,తాసిల్దార్,కు వినతి పత్రం







**గూడెం కొత్త వీధి మండలం ( నిజం న్యూస్ పత్రిక ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 7 ) :** అల్లూరి జిల్లా జీకే విధి మండలం వెలుగు డ్వాక్రా వివోలు ( యానిమేటర్స్ ) ఉద్యోగుల సమస్యలపై మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ రద్దు చేయాలని, ఎనిమిది నెలల వేతనాలు చెల్లించాలని ప్రభుత్వాలు అక్రమ తొలగింపులు, వేధింపులు ఆపాలని కోరుతూ ఏపిఎం , ఎంపీడీవో,, తహసిల్దార్ , సిఐటియు ఆధ్వర్యంలో మెమొరండాలు( వినతి పత్రం) ఇవ్వడం జరిగింది. వివో ఏ లకు నెలనెలా వేతనాలు రాక ఆ కుటుంబాలు ఆర్థికంగా చాలా ఇబ్బందులు పడుతున్నారని, ఒకపక్క నిత్యవసర ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని అర్ధాకలతో తో వివోఏల కుటుంబాలు బ్రతుకుతున్నాయని, చాలీచాలని జీతాలతో ఆర్థికమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని కనీస వేతనాలు 26,000 ఇవ్వాలని, మూడు సంవత్సరాల కాల పరిమితి సర్కులర్ వెంటనే రద్దు చేయాలని, 8 నెలలు బకాయిలు వెంటనే చెల్లించాలని, నెల నెల మొదటి వారంలో జీతాలు వేయాలని, వేధింపులు తొలగింపులు ఆపాలని డిమాండ్ చేశారు కూటమి ప్రభుత్వ ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, ఉద్యోగులు తెలుగు పాపాలని వారి సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని డిమాండ్ చేశారు. నవంబర్ 7,8,తేదీల్లో 7 తేదీల్లో జరిగే నిరవధిక నిరాహార దీక్షలు జయప్రదం చేయాలని వివో ఏ లందరికీ సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గడుతూరి సత్యనారాయణవిజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో గిరిజన సంఘం జిల్లా ఉపాధ్యక్షులుకొర్రబాలయ్య పాల్గొన్నారు . వివో ఏ మండల అధ్యక్షురాలు పాంగి పుష్ప మండల కార్యదర్శి చిలకల రామలింగం సహకార దర్శి సిరిబల శోభన్ బాబు చంటి, , శ్రీను పాంగి బాలరాజు మరియు వివో ఏ లందరూ పాల్గొన్నారు

# నీలవరం గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన జీకే వీధి మండల నాయకులు పర్యటన

**- జనసేన నాయకుల దృష్టికి నీలవరం గ్రామస్తుల అనేక గ్రామ సమస్యలు**




**గూడెం కొత్త వీధి ( నిజం న్యూస్ ప్రతినిధి ) అల్లూరి సీతారామరాజు జిల్లా ( నవంబర్ 7 ) :** గూడెం కొత్తవీధి మండలం గూడెం కొత్తవీధి గ్రామపంచాయతీ నీలవరం గ్రామస్తుల ఆహ్వానం మేరకు జనసేన పార్టీ బూత్ కన్వీనర్ గడుతూరి పరమేశ్వరరావు ఆధ్వర్యంలో జనసేన పార్టీ మండల అధ్యక్షులు కొయ్యం బాలరాజు మరియు అరకు పార్లమెంట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్ నీలవరం గ్రామ పర్యటనలో పాల్గొని గ్రామస్తుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ యొక్క గ్రామస్తులు మాట్లాడుతూ గూడెం కొత్తవీధి మండల కేంద్రం నుంచి మా గ్రామానికి రెండు కిలోమీటర్ల దూరం ఆనుకొని ఉన్నప్పటికీ గత వైసిపి ప్రభుత్వం మా గ్రామంలో ఎటువంటి అభివృద్ధి చేయలేదు. పివిటిజి కోట నుంచి హౌసింగ్ కూడా మంజూరు చేయలేదు. అలాగే గ్రామంలో డ్రైనేజీ, సిసి రోడ్లు, చెక్ డ్యామ్ లాంటి అనేక సమస్యలు మా గ్రామంలో ఉన్నప్పటికీ గత ప్రభుత్వం మా యొక్క సమస్యలను పరిష్కారం చేయలేదు మా యొక్క సమస్యలను కూటమి ప్రభుత్వంలో



ఐనా పరిష్కారం దొరుకుతుందని ఆశతో మీకు ఈ రెండు గ్రామాల ప్రజలము ఆహ్వానించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో మండల అధ్యక్షులు , కొయ్యం బాలరాజు మరియు ఎగ్జిక్యూటివ్ మెంబర్ గొర్లె వీరవెంకట్. గ్రామస్తులతో మాట్లాడుతూ మీ గ్రామంలో ఉన్నటువంటి సమస్యలను మా దృష్టికి తెచ్చినందుకు ఎంతో బాధ్యతతో మీ గ్రామ అభివృద్ధికి మా మా కూటమి ప్రభుత్వం ముఖ్యంగా మా జనసేన పార్టీ తప్పకుండా పరిస్కారం చేస్తుంది. మీ యొక్క సమస్యలను ఉన్నతాధికారుల దృష్టికి అలాగే మా కూటమి ప్రభుత్వం దృష్టిలో పెట్టి మీ యొక్క సమస్యలకు న్యాయం జరిగే విధంగా మేము బాధ్యత తీసుకుంటాం అని గ్రామస్తులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల సోషల్ మీడియా ఐటి ఇంచార్జ్ కొయ్యం ఇమ్మానుయేల్ ( సిద్దు) కూడా మధు, పాంగి చంటిబాబు, వంతల రాజు, నాయుడు, నాడెలీ సత్యారావు,గ్రామస్తులు గెమ్మెలి అప్పన్న తదితరులు పాల్గొన్నారు.



# గుంతలు రహిత ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో నైనా

**- గుంతల రోడ్డుకు మోక్షం లభించేనా ?**
**- అధికారులు ఇటువైపు కొంచం చూడండి**

**ఆదోని నవంబర్ 06 ( నిజం చెబుతాం ) :** ఎమ్మిగనూరు హైవే రోడ్డు నుండి కపటి మీదుగా పెద్ద కడుబూరుకు వెళ్లే బీటీ రోడ్డు పూర్తిగా పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి అద్వానంగా తయారయ్యింది గత ప్రభుత్వంలో డబుల్ రోడ్డు మంజూరు అయ్యిందంటూ అనేక సార్లు సర్వేలు నిర్వహించి ప్రచారం జరిగింది కానీ ఇప్పటి వరకు పనులు చేపట్టలేదు ఏది వాస్తవమో ఏది అవస్తావమో ప్రజలకు అర్థం కాని పరిస్థితి లో ఉంది రోజు వందల సంఖ్యలో వాహనాలు తిరుగుతున్నాయి ముఖ్యంగా ఆటోల్లో ప్రయాణించే ప్రయాణికుల వెన్నుపూసలు విరిగిపోతున్నాయి వాహనదారులు గుంతలు తప్పించే ప్రయత్నంలో ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోననే భయం భయంతో ప్రయాణికులు చాలా ఆందోళనలకు గురవుతున్నారు గత సంవత్సరంలో రెండు మూడు ఆటోలు సైతం రోడ్డు ప్రమాదానికి గురై ప్రయాణికులు గాయాలపాలయ్యారుహా అయినప్పటికీ అధికారులు కానీ నాయకులు కానీ రోడ్లపై ఉన్న గుంతలకు మాత్రం ఇప్పటికి ప్యాచ్ లు వేయలేదు కనీసం కూటమి ప్రభుత్వం చేపెట్టిన గుంతలు లేని ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో నైనా గుంతలు రోడ్డుకు మోక్షం లభించేనాని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు కావున ఇప్పటికైనా సంబంధిత అధికారులు పాలకులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని రోడ్డు మరమ్మతు పనులు చేపట్టాలని ఆయా గ్రామల ప్రజలు వాహనదారులు కోరుతున్నారు

EDITOR : KRANTHI KUMAR , Published from Chaithanya publication, Vijayawada, Hyderabad , E-MAIL : Varshaspurthi@gmail.com , CELL NO : 9848581888